వచ్చే జనవరిలోజరిగే భారతీయ కాంగ్రెసు 67 వ కాంగ్రెస్ సభలను వాయిదా వేస్తున్న సూచకంగా ఎదాని శ్రీ నెహ్రూ 67 దీపాలను (శాంతి దూతలు) ఎగురవేసారు

అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కూడా, పైన ఈ సారి మహాసభలు నిరాడంబరంగా జరుగుతాయి సభాపేడికపై బుద్ధ, మహావీర మహాత్మాగాంధీ చిత్రాలను అలంకరిస్తారు. 67 ద్వారా ఇంటాయి, వీహార్ చరిత్రను వివరించే విధంగా ఈ ద్వారాల రూపకల్పన జరుగుతుంది.

శ్రీ దేవ ప్రసాద్ రాయ్ చౌదరి ప్రఖ్యాత శిల్పం మృతవీరుల స్మారక చిహ్నాన్ని కూడా ఈ సందర్భంలో ప్రత్యేకంగా ఆవిష్కరిస్తారు.

సభలు జరిగే స్థలం శ్రీ కృష్ణపురిగా వెయ్యిమంది కార్మికులు 24 గంటలూ పని చేస్తున్నారు

ఆహ్వాన సంఘం నవంబర్ లో మరొకసారి సమావేశ మవుతుంది జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఈ సమావేశానికి హాజరవుతారు

హుజూరాబాద్ చేనేత సహకార సంఘం

కార్యవర్గం ఎన్నిక

హుజూరాబాద్ అక్టోబర్ 30

హుజూరాబాద్ చేనేత సహకార సంఘ మహాసభ స్థానిక సినిమాహాలులో శ్రీ యం మల్లేశం అధ్యక్షతన గత గురువారం జరిగింది. దాదాపు 600 మంది సభ్యులు హాజరయినారు. ఈ మహాసభలో కేంద్ర చేనేత సహకార సంఘ అధ్యక్షులు శ్రీ పితలీ రావు ఎవార్ మహిళ్‌వారు అధ్యక్షులు మాణిక్యరావు చిల్వేరి శ్రీ పి. రామచంద్రయం ఎల్ ఎ శ్రీ ఎ క్షమరాజు జాతీయ చేనేయూనియన్ కార్యవర్గ సభ్యులు శ్రీ పి వీరమల్లు శ్రీ కొత్త రాజిరెడ్డి ఎ పందిమోళి శ్రీ పి శేషయ్య శ్రీ టి ఆర్. రాజయ్య శ్రీ పి కనకయ్య తదితరు సహకారసంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పక్షమున ఈ మహాసభ జరిగింది. ఈ క్రింద వారిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

యెన్నికైన సభ్యులు ఈ దిగువ వారు.

శ్రీ యం మల్లేశం. అధ్యక్షులు. శ్రీ మ్యాకం వెంకటనర్సయ్య. ఉపాధ్యక్షులు శ్రీ కడికొల్ల జలింగం కార్యదర్శి శ్రీ యం కృష్ణయ్య కోశాధికారి

మరో ఏడుగురు సభ్యులుగా ఎన్నుకొన్నారు.

బెల్జియంతో జనరల్ రిఖి సంప్రదింపులు

బ్రసెల్స్ అక్టోబరు 30

సమితి సైనిక దళంలో భారత ప్రతినిధి జనరల్ రిఖి న్యూయార్కు నుంచి బెల్జియం వాస్తవ్ విలి వెడుతూ ఇక్కడ దిగారు

బెల్జియం ప్రభుత్వంతో అధికారిక హోదాలో జనరల్ రిఖి లాంఛనంగా సంప్రదింపులు జరుపుతారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవము

అమలాపురం. అక్టోబరు 30

అఖిలభారత భాషారాష్ట్రసమితి కార్యదర్శి శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావు గారు నవంబరు 1 న ధవళేశ్వరంలో రాష్ట్రావతరణ దినోత్సవముగా జరుగనున్నదనీ ఇప్పటి రాష్ట్రములను మరింత బలిష్ఠ మొనర్చుటకు అంతర్రాష్ట్రీయ నామకరణమును యావద్భారతైక్యతను పోషించుటకై యత్నింపవలెనని విజ్ఞప్తిచేస్తున్నారు. మూర్తి ఎందన ఏమర్పాటు చేశారు.

సీలేరు ప్రాజెక్టు స్థల నిర్ణయం

మధ్యవర్తిత్వం వహించమని కేంద్రానికి ప్రజా పార్టీ విజ్ఞప్తి

విజయవాడ. అక్టోబరు 30

సీలేరు ప్రాజెక్టు స్థలనిర్ణయంలో ఆంధ్రప్రదేశ్

తృతీయ ప్రణాళికలో ప్రాథమికోపాధ్యాయులకు అధిక వేతనాలు

అఖిల భారతమండలి సభలో కేంద్రవిద్యాశాఖ కార్యదర్శి సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 30

ఇటీవల కేంద్ర ప్రభుత్వం నియమించిన విద్యా పరిశోధన శిక్షణ వ్యవహారాల జాతీయ మండలి ప్రచురించే వార్షిక సమాచార సంపుటి ప్రథమ గ్రంథం వచ్చే నెలలో వెలువడుతుంది.

అఖిల భారత ప్రాథమిక విద్యా మండలి ఇరవై సమావేశాన్ని ప్రారంభిస్తూ కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పెర్సివికిర్పాలె నేడిక్కడ పై వివరాలను వెల్లడించారు.

అమెరికా, బ్రిటన్ దేశాలలోని జాతీయ విద్యా విధానాల పద్ధతినే ఈ విషయంలో అనుకరించటం జరుగుతుందని శ్రీ కిర్పాలె వివరించారు.

వచ్చే నెలలో వెలువడనున్న వార్షిక సమాచార సంపుటి ప్రథమ గ్రంథంలో స్వాతంత్ర్య ప్రాప్తి నుంచి నేటి వరకు జరిగిన విద్యా విస్తృతిని వివరించటం జరుగుతుంది. వచ్చే ఆగస్టు నెలలో ప్రాథమిక విద్యా సమస్యలపై సమగ్రమైన ద్వితీయ సమాచార గ్రంథాన్ని ప్రకటించటం జరుగుతుంది.

ప్రాథమిక విద్యావిస్తృతి దానికి సంబంధించిన పరిశోధనలు జరపటం జాతీయ మండలి ముఖ్యకార్యక్రమమని శ్రీ కిర్పాలె పేర్కొన్నారు. ప్రాథమికోపాధ్యాయ శిక్షణ సమస్యను పరిశీలించే నిమిత్తం ఒక నివేదికల సంఘాన్ని నియమించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ కిర్పాలె అన్నారు.

ప్రాథమికోపాధ్యాయుల వేతనాల పెంపుదల

ప్రాథమికోపాధ్యాయులతో, సమానంగా వేతనం పొందుతున్న ప్రభుత్వోద్యోగులతో సమానంగా కనీసవుపజీవ్యాన్ని వారికి లభింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరినట్టు శ్రీ కిర్పాలె అన్నారు. ఈ విషయంలో చొరవ తీసుకొని ప్రాథమికోపాధ్యాయులకు ఏంచెస్ ప్రావిడెంట్ ఫండ్, బీమా సౌకర్యాన్ని కల్పించిన మద్రాసు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు.

పొదుపు ద్వారా సేకరించిన విదులను ప్రాథమికోపాధ్యాయుల వేతనాలను పెంచేందుకు వినియోగించటం జరుగుతుందని ఆయన అన్నారు.

1946-47 సంవత్సరం ప్రాథమికోపాధ్యాయులకు పగటున సంవత్సరానికి 337 రూపాయలు మాత్రం లభించేదనీ, 1960-61 సంవత్సరానికి ఆ మొత్తం 815 రూపాయలకు పెరిగినదనీ శ్రీ కిర్పాలే వివరించారు.

ప్రాథమికోపాధ్యాయుల వేతనాలను పెంపొందించేందుకై ఎరిత్వ ప్రయత్నాలు తృతీయ పథకాలలో కొనసాగగలవని ఆయన అన్నారు.

పట్టు పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

హైదరాబాద్, అక్టోబర్ 30

ప్రభుత్వ ప్రోత్సహం వల్ల పట్టు పరిశ్రమ అనంతపూరు, చిత్తూరు జిల్లాలో గణనీయమైన అభివృద్ధి పొందింది. ఆంధ్ర ప్రదేశ్ విశాలాంధ్ర అనంతరం విశాఖపట్నం జిల్లాలోకూడా యీ పరిశ్రమను పెంపొందించేందుకు కృషి జరుగుతోంది పరిశోధన కేంద్రాన్ని బిల్లాలోని చింతపల్లిలో ప్రభుత్వం ఇదివరకే స్థాపించింది.

ఈ ప్రాంతంలో పట్టు పరిశ్రమ, అభివృద్ధికోసం, కొండ జాతులవారికి ఉపాధులు కలిగించి, వారికి గృహనిర్మాణానికి సహాయ పరిశ్రమ నిచ్చే పథకం నిర్వహణ కోసం ఒక ప్రత్యేకాధికారిని నియమించారు. ఇందుకు రూ. 61000 లను ప్రభుత్వం మంజూరు చేసింది.

సామాజిక అభివృద్ధి ప్రాంతాలలో దాపల అల్లపకు పరిశ్రమ కేంద్రాలను స్థాపన యిదివరకే జరిగింది దురోక కేంద్రాన్ని కర్నూలు జిల్లా ఎఱ్ఱగొండ పాలెం సమితిలోని పొల్లల చెరువు గ్రామంలో స్థాపించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కనూ అధ్యక్షుడుగా కెన్యట్టా ఎన్నిక

టాంగ్ మొబియా హర్షం

లండన్, అక్టోబరు 30

కనూ రాష్ట్రాధ్యక్షుడుగా శ్రీ కెన్యట్టా ఎన్నిక కావటం హర్షదాయకమని, ఆయన నాయకత్వాన ఆఫ్రికాలోనే కాక దేశ మొత్తంపైన జరగనున్న అభివృద్ధిని పరిశీలించేందుకు తాము ఎదురు చూస్తున్నామని కెన్యా ఆఫ్రికా జాతీయ సమాజ్ వర్తమాన కార్యదర్శి శ్రీ టామ్ మొబోయా విన్నవించారు.

బ్రస్సెల్సులో జరుగనున్న అంతర్జాతీయ కార్మిక సంఘ సమావేశ వస్తువులో పాల్గొనడానికి వెడుతూ ఆయన దారిలో ఇక్కడ ఆగారు.

ఇక్కడ వుంటున్న ఒకటి రెండు రోజులలో, బ్రిటన్ వలస రాజ్యాలమంత్రిని కూడా కలుసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.

దక్షిణాఫ్రికా జర్నలిస్టుల ప్రత్యేక సమావేశం

జోహాన్స్‌బర్గ్, అక్టోబర్ 30

దక్షిణాఫ్రికా జర్నలిస్టుల వార్షిక సమావేశంలో పత్రికలపై విధించే ఆంక్షలను వ్యతిరేకిస్తూ రిజర్వు చేశారు.

ఆఫ్రికా స్వాతంత్ర్యానికి విరుద్ధంగా వర్ణవివక్షత అనుసరిస్తున్న ఆ రాష్ట్రపు విధానాన్ని, వర్ణవివక్షతో జరిగిన పత్రికాదాడి వరుస సంఘటనల నేపథ్యాన్ని ఈ వార్షిక సమావేశం జరిగిందని సంఘ అధ్యక్షుడు తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరం

దుగ్గిరాలలో యీ నెల 25 న ప్రారంభం

తెనాలి, అక్టోబర్ 30

గుంటూరు జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరానికి దుగ్గిరాలలో యీ నెల 25న దాక్టరు ఎ. ఎస్. చలపతి ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవానికి పార్టు మెంటు సభ్యుడు శ్రీ ఐ. ఎల్. దర్ అధ్యక్షత వహించారు. ఇది వారంరోజులపాటు కొనసాగుతుంది.

ఈ ఉత్సవానికి జిల్లా కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ పి. ఆంజనేయ ప్రసాద్, తాలూకా కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. కోటేశ్వరరావు శాసనసభ్యుడు శ్రీ వై. దన్నయ్య శాసనమండలి సభ్యుడు శ్రీ ఎ. ఎస్. రావు శ్రీ చెట్రోలు హనుమయ్యలు హాజరయ్యారు.

జిల్లాకాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ పి. సత్యనారాయణరావు సభ్యులకు స్వాగతం చెప్పారు.

కార్యకర్తల బాధ్యతలను వివరిస్తూ శ్రీయుతులు మల్లి సుదర్శనం, తమ్మా రంగారెడ్డి, సన్నవనేని వెంకటరావు, ఎర్ర మిల్లి సరిపిహారావు ప్రసంగించారు.

శ్రీ సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

మంత్రుల పర్యటనలు

ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి నవంబరు 2 వ తేదీన ఉదయం 8 గంటలకు బయలుదేరి విజయ డవెళ్తారు అక్కడినుంచి గుంటూరు, రేవల్లే, పెదపల్లి నిజాంపట్నం, పుడివాడ ప్రాంతాల్లో పర్యటించి నవంబరు 5 వ తేదీన మధ్యాహ్నం 12 30 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

ఆర్థిక న్యాయశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి నవంబరు 1 వ తేదీ ఉదయం 9-30 గంటలకు బయలుదేరి సంగారెడ్డి వెళ్తారు. అక్కడి నుంచి జహీరాబాదు అలంపేట గ్రామాలు పర్యటించి, అదేరోజు రాత్రికి రాజధానికి తిరిగి వస్తారు.

లఘుపరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అక్టోబరు 31 వ తేదీ ఉదయం 6-30 గంటలకు బయలుదేరి దేవరకొండ వెళ్తారు. అక్కడి నుంచి చౌటుప్పల్ వెళ్ళి అదే రోజు సాయంత్రం 7-45 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

పారిశ్రామిక క్షేత్రాల సమస్యపై అంతర్జాతీయ చర్చా గోష్ఠి

మద్రాస్, అక్టోబర్ 30

పారిశ్రామిక క్షేత్రాల సమస్యలపై ఆసియా దూర ప్రాచ్య దేశాల ఆర్థిక మండలి వచ్చే నెల 1వ తేదీ నుంచి ఇక్కడ నిర్వహించనున్న చర్చాగోష్ఠిలో 22 దేశాలకు చెందిన 80 మంది వర్తిస్తారు పరిశీలకులు పాల్గొంటారు.

పారిశ్రామిక క్షేత్రాల ద్వారా పారిశ్రామికాభివృద్ధి సాధించుటలో వివిధ దేశాల అనుభవాలను పరస్పరం తెలుపుకొనేందుకు వీలుకల్పించుటయే చర్చాగోష్ఠి లక్ష్యమని ఆసియా దూరాప్రాచ్య దేశాల ఆర్థిక మండలి కార్యదర్శి నేడిక్కడ వివరించారు.

శ్రీ గోపాలరెడ్డి హైదరాబాదు పర్యటన

హైదరాబాద్, అక్టోబరు 30

కేంద్ర సమాచార విజ్ఞానాలు, సమాచార శాఖల మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి 1961 నవంబరు 3 వ తేదీన ఉదయం 9-25 గంటలకు కొత్తగూడెం నుంచి విమానంలో హైదరాబాదుకు వస్తారు. 1961 నవంబరు 4 వ తేదీన ఉదయం 10-05 గంటలకు విమానంలో బయలుదేరి మద్రాసు వెళ్తారు.

అనేక అంచెల వాహక రాకెట్ పరీక్ష

రష్యా తాజా ప్రయోగ పరంపర ముగిసినట్లు టాస్ వ్రకటన

మాస్కో, అక్టోబరు 30

మధ్య పసిఫిక్‌లో నోయుట్ యూనియన్ పేరు అనేక అంచెలుల వాహక రాకెట్‌ను ప్రయోగించినట్లు టాస్‌వార్తా సంస్థ ప్రకటించినది.

ఈ రాకెట్ 12 వేల కిలోమీటరు ప్రయాణం చేసి సరిగా అనుకొన్న ప్రదేశంలో పడిందట.

ఈ ప్రయోగం పూర్తిగా విజయవంతమైనదని దీనితో పసిఫిక్‌లో రష్యా జరిపిన తాజా రాకెట్ ప్రయోగ పరంపర ముగిసినదని టాస్ ప్రకటించినది. (ఎ. ఎఫ్. పి.)

రైల్వే వినియోగదార్ల సంప్రతింపుల సంఘ సమావేశం

సికింద్రాబాద్, అక్టోబర్ 30

సికిందరాబాదు రైల్వే వినియోగదార్ల సంప్రతింపుల సంఘ 36 వ సమావేశం మొన్న డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ రఫీ హైదరి అధ్యక్షతన జరిగింది.

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ యం పి డెప్యూటీ డైరెక్టరు సర్వ శ్రీ జె. డి. జోషి సహాయ ఉపకార్యదర్శి డి. అరోరా, శ్రీ యస్. పి. నాయుక్, శ్రీ పి. టి. వరార్, శ్రీ కె. ఆర్. ఎబ్రాహిం, శ్రీ కె. ఆర్. నందగోపాల్, శ్రీ జె. వి. మరేష్, శ్రీ యస్. యస్. ఆలేకర్, అమృత్‌లాల్ మోదీ మొదలైన వారంతా విశిష్ట సంస్థల తరపున హాజరైనారు

సెంట్రల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. కె. నరేశన్ సమావేశానికి హాజరైనారు.

సైకిళ్లలో పొగాకు కల్పించటం, రైలు బండ్ల కాలాలు తదితర విషయాలు చర్చించారు.

కొత్తగా నిర్మించబడిన మొదటి తరగతి వాయుడీకుల పెట్టెలో కలుగుతున్న ఇబ్బందులను కొందరు సభ్యులు వివరించారు

వర్తమానం ఉన్న 3 వ తరగతి సాధారణ పెట్టెకు బదులు ఫిల్లి వెళ్లే వర్తమానాలకు స్లీపర్ కోచ్‌ను ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తానని అధ్యక్షుడు అన్నారు.

దక్షిణకొరియా సోషలిస్టు నాయకులకు దీర్ఘకాల కారాగార శిక్ష

సియోల్, అక్టోబర్ 30

కొంత కాలం క్రితమే రద్దు అయిన "పోషలిస్ట్ మాస్ పార్టీ"కి చెందిన ఏడుగురు అగ్రనాయకులకు ప్రత్యేక న్యాయస్థానం దీర్ఘకాల కారాగార శిక్షలు విధించినది

అమెరికన్ సైన్యాల ఉపసంహరణ జరగాలని కోరటం ద్వారా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినట్టు దక్షిణ కొరియా సైనిక న్యాయస్థానం తీర్పునిచ్చి ఈ శిక్షలు వేసినది. (రాయిటర్)

గ్రీసులో ఎన్నికలు

నేషనల్ రాడికల్ యూనియన్‌కు మెజారిటీ

ఎథెన్సు, అక్టోబరు 30

పశ్చిమదేశాలకు అనుకూలమైన విధానాలను అనుసరించే నేషనల్ రాడికల్ యూనియన్‌కు పార్లమెంటుస్థానాలు అధికంగా రావడంతో ఆ పార్టీనాయకుడు శ్రీ కాన్‌స్టాంటిన్ కరామాన్లిస్ మరో నాలుగేళ్ళపాటు గ్రీసుప్రధానిగా ఉండడం తథ్యం అని అర్థమవుతున్నది.

నిన్నటి ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. రాడికల్ యూనియన్‌కు మొత్తం 1572 333 (మొత్తం పోలయిన ఓటులో 49 6 శాతం) ఓటు వచ్చాయి.

సర్దార్ పటేల్ స్మారక ఫుట్‌బాల్ పోటీలు

బీహార్ హైదరాబాదు జట్లులమధ్య డ్రా

జయపూర్, అక్టోబరు 30

సర్దార్ పటేల్ మెమోరియల్ ఫుట్‌బాల్ పోటీలలో బీహారు మిలటరీపోలీసుజట్టు హైదరాబాదు పోలీసుజట్టులమధ్య ఆటవేడు డ్రా అయింది.

పూనామ్యాచ్ డ్రా

పూనా, అక్టోబరు 30

యం సి సి క్రీడాకారుల, ఇంటర్ యూనివర్శిటీ జట్టులమధ్య మూడోరోజులుగా జరుగుతున్న క్రికెట్‌పోటీ డ్రా అయింది.

రఘునాథమల్లు బ్యాంకు గుమాస్తాకు రెండేళ్లు శిక్ష

రు. 6,775 లు కైంకర్యం చేసిన నేరం

హైదరాబాదు అక్టోబర్ 30

రఘునాథమల్లు బ్యాంకు సికింద్రాబాద్ బ్రాంచిలో రెడ్డరు గుమాస్తా రంగయ్య అనే వ్యక్తికి తప్పుడు రెకార్డులు వ్రాసి, రు. 6 775 లు కైంకర్యం చేశాడనే ఆరోపణపై అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ భాస్కరరాజు రెండు సంవత్సరాలు కఠిన శిక్ష విధించారు.

ఇదే నేరంలో భాగస్వామినే ఆరోపణపై బాలాజీ అగర్వాల్‌కు రెండునెలల శిక్ష విధించారు. వాలాకాలంగా సర్వీసులో వుంటూ ఉద్యోగినే కాదని ఆయన యెదుట కోర్టుధిక్కారం వహించి యీ స్వల్పశిక్ష విధించింది

ముద్దాయి లిపిపుస్తకం కలిసి బ్యాంకు కొత్తదారులు వంతకాలు పోర్జరీ చేసి రంగయ్య బొంగ చెక్కులు బ్యాంకులో యిచ్చి డబ్బు వసూలు చేసుకోవటం అరంభించారు ఇది ఐదేండ్లుగా జరుగుతూ వచ్చింది ఈ చిక్కులు వ్యాసు చేయడంలో రంగయ్యకు ఆగర్వాలా తోడ్పడ్డారట ఈ విధంగా జరిగిన మోసాలలో నాగయ్య అనే బ్యాంకు కొత్తవారు లెక్కలలో వున్న డబ్బులెంతో గూడా తినుకున్నారట ఆడిటింగ్ లో యీ మోసం బయట పడబంతో పోలీసులకు రిపోర్టు చేయడం జరిగింది వెనువెంటనే వార్తానిమ్యూషన్ తరపున మొత్తం 18 మంది సాక్షులను విచారించారు

కరీంనగర్‌లో అక్రమ ఆక్రమణలు తొలగింపు

ఎగిక్యూటివ్ ఆఫీసర్ చర్యలు

కరీంనగర్, అక్టోబర్ 30

కరీంనగర్‌లో రోడ్లను ఆక్రమించిన వారిని ఆ ప్రదేశాల నుంచి తొలగించి వాటిని ఖాళీ చేయించడానికి స్థానిక పురపాలక సంఘ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వ్యయంగా తన సిబ్బంది సహాయంతో పూనుకొన్నట్లు తెలుస్తున్నది.

పట్టణంలో ముఖ్యమైన నాలుగైదు వీధులలో వర్తిసారా కేంద్రాలను వెలకొల్పే పథకంపై రేడియో ఇంజనీరింగ్ శాఖవారితో సంప దింపుల జరుపుతున్నారట ఈ పథకం క్రింద సుమారు సు. 10 వేల వ్యయమవుతుందని అంచనా వేశారు. ముఖ్యమైన వీధులలో మెర్క్యురీ దీపాలను అమర్చడానికి కూడా ఆలోచిస్తున్నారు.

బొంబాయి అక్టోబర్ 30

వర్షసంచలో కెల్ల ఎత్తయిన జల విద్యుచ్ఛక్తి ఆనకట్టను స్విట్జర్లాండ్ దేశంలో నిర్మిస్తున్నారు

ఈ ఆనకట్టను సముద్రమట్టానికి 8200 అడుగుల ఎత్తున నిర్మిస్తున్నారు స్విస్ దేశ కార్యాలయం నేడిక్కడ విడుదల చేసింది. (పి. టి. ఐ.)

కేతవరంలో పేదవారికి బంజరుభూములపై పట్టాలు

కలెక్టరుచే ప్రదానం

ఏలూరు, అక్టోబర్ 30

బంజరుభూములకు దాఖలు పడిన వివాదం క్రింద ఎత్తిన గోదావరి జిల్లా చింతలపూడి తాలూకా కేతవరం గ్రామంలో భూమి లేని పేదవారికి సుమారు 130 మందికి 600 ఎకరాలకు కలెక్టర్ శ్రీ పి యం సర్దార్ ఖాన్ పట్టాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు తాసిల్దార్ కలెక్టర్ శ్రీ కె రంగారావు అధ్యక్షత వహించారు.

నూతనంగా నిర్మితమైన కేతవరం కోట చింతలపూడి రోడ్డులో, కేతవరం పాఠశాల భవనాన్ని కూడా కలెక్టర్ వార్తాలోత్సవం చేశారు.

వడ్రంగంలో శిక్షణాకేంద్రం

తృతీయ ప్రణాళికలో శ్రీకాకుళంలో నెలకొల్పటానికి పథకం

హైదరాబాద్, అక్టోబరు 30

తృతీయ ప్రణాళికా కాలంలోని తరగతులు, వెనుకబడిన ప్రదేశాల సంక్షేమానికి స్వల్ప వ్యవధిలో ఉద్యోగాలను కల్పించే నిమిత్తం గృహనిర్మాణాలను నెలకొల్పడానికి పారిశ్రామిక సంక్షేమ శాఖ నిర్ణయించింది వర్తమాన ఆర్థిక సంవత్సరంలో శ్రీకాకుళంజిల్లా నీతంపేటవద్ద వడ్రంగంలో శిక్షణ - యీ పనిలో శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పుతారు. మొత్తం ఈ పథకాలక్రింద రు. 3.31 వేల మంజూరయింది.

వడ్రంగం పరిశ్రమలో విద్యుచ్ఛక్తి యంత్రాలలేని మరో ఉత్పత్తి శిక్షణ కేంద్రాన్ని శ్రీకాకుళంజిల్లాలో ఏర్పరిచారు. 24 వేల వ్యయంతో నెలకొల్పుతున్నారు.

వడ్రంగం పరిశ్రమలో విద్యుచ్ఛక్తి యంత్రాలతో కూడిన ఉత్పత్తి శిక్షణ కేంద్రాన్ని వల్లమ గోదావరిజిల్లా, పోలవరంలో నెలకొల్పుతారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం

హైదరాబాదు అక్టోబరు 30

ఆంధ్రప్రదేశ్ పండగు వార్షికోత్సవము తృతీయ ప్రణాళిక ప్రారంభోత్సవము నవంబర్ 1 తేది సాయంత్రం గం. 6-30 లకు దివిసీమహాల్‌లో జరుగుతాయి ఈ ఉత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభిస్తారు. సమావేశాలకు మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంలో పంచాయితీ రాజ్యముకు సంబంధించిన చిత్రం ప్రదర్శింపబడుతుంది

ముస్లిడుల లోని రెంమ్ తెగలమధ్య ఘర్షణలు

ఒకని మృతి: 5 గురికి గాయాలు

ఖుర్జ్, అక్టోబర్ 30

బిడ్‌రేట్ బెట్ జరిగి ముస్లింలలోని రెండు తెగలవారు ఘర్షణ పడ్డారు ఆ సందర్భంగా జరిగిన కొట్టాటలలో ఒక వ్యక్తి మరణించగా ఐదుగురికి గాయాలు తగిలాయి

"ఇందిరా" ఎపిడు నమూనా (ప్రాంతపు) చేయడం గురించి రెండు వర్గాల ముస్లిములు కలహించుకున్నారు.

భద్రత విషయంలో పోలీసులు గట్టి ఏర్పాటు చేశారు ఈ సంఘటనలను నిరసిస్తూ పట్టణంలో పని కొన్ని అంగళ్ళను నిన్న మూసివేశారు.

నగరంలో కమ్యూనిస్టు అభ్యర్థులు

హైదరాబాదు అక్టోబరు 30

జంటనగరాలలో, వచ్చే మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి శ్రీ రాజాబహదూర్ గౌడ్ ముషీరాబాదు నియోజకవర్గంనుంచి శ్రీయస్ నర్సింహారెడ్డి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులుగా పోటీపడుతున్నారు.

నిజాం కమ్యూనిస్టు కమిటి గతరాత్రి పైవిధంగా నిర్ణయించింది. నగరంలో అసెంబ్లీ సీటుకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను నిలబెట్టడం యిదే తొలిసారి.

గోదావరిపై టోకా వద్ద రోడ్డు బ్రిడ్జి నిర్మాణం

బొంబాయి అక్టోబరు 30

గోదావరి నదిపై టోకా వద్ద బొంగాబాద్, అహమ్మదనగర్ రోడ్డుపై 17 5 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన బ్రిడ్జికి వచ్చే నెల 1 వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రారంభోత్సవం జరుపుతారు. (పి టి ఐ.)

మటం హత్యకేసులో ముద్దాయికి మరణ శిక్ష

కృష్ణాజిల్లా జడ్జి తీర్పు

మచిలీపట్నం, అక్టోబరు 30

బందరు తాలూకా మట్లం గ్రామ కాపుగుడు గుడపర్తి సూర్యనారాయణ (22), రామవమ్మను 25-3-61 నాటి సాయంకాలమువంగిలి కిత్తెరతోపొడిచి చంపినందుకు గాను, కృష్ణాజిల్లా జడ్జి యం ఎ. బజ్జాగారు అతనికి మరణ శిక్ష విధిస్తూ మొన్నటి రోజున తీర్పు చెప్పారు. నిందితుడు తన ముద్దాయ తల్లి (తండ్రి తల్లి) ని కూడా పొడిచినందుకు రెండు సంవత్సరాల శిక్ష (జైలు) విధించారు శిక్షలన్నీ ఏక కాలములో అనుభవించవలసినంగా తీర్పు చెప్పారు.

నేరారోపణ: నిందితుడు సూర్యనారాయణ (మంగిలి) వాలు సంవత్సరాల క్రితం తన వివాహమాడిన భార్యతో సంబంధములు తెగతెంపులు చేసుకొన్నాడు. హత్య జరిగిన నాటికి 6 నెలలకు పూర్వం రామవమ్మ (వడ్డీకులస్తురాలు)తో సంబంధమేర్పడి అప్పటినుంచీ భార్యా భర్తలవలే జీవిస్తున్నారు. యిద్దరూ కాపురం చేసుకొంటున్నారు. 25-3 61 నాడు సాయంకాలము రామవమ్మను బిమ్మాంగోనేందుకు తిడ్డు అడుగగా అందుపై యిద్దరూ గొడవులూపడి, తుంపులో నిందితునికి కత్తెరతో రామవమ్మను తీవ్రంగా పొడిచి గాయపరచాడు. ఆమె వెంటనే పరలోకానికి చేరింది తన్నమ్మ (ముసలి తల్లి అడ్డుగా ఆమెను కూడా పొడిచెను ఆమె తర్వాత కోలుకొంది.

నిందితుడు తెగించి వయస్సుకు కాని అందుకు వ్యవధానుకుగాని విలువనీయకుండా కన్న తల్లిని తల్లినికూడా ప్రాణంగా చూడవలసిన మానవసమాజంలో యిప్పుడు గాని ఎప్పుడుగాని జరగకూడని దారుణ తమ తెలు లో పేర్కొన్నారు. (స్వ. వి.)

పరిషత్తులకు మంత్రివర్గాలు, ప్రత్యేక సర్వీస్ కమీషన్‌లు

మంత్రి శ్రీ పి. రంగారెడ్డి సూచన

హైదరాబాదు, అక్టోబరు 30

క్రమంగా జిల్లా పరిషత్తులలో మంత్రి వర్గాలు ఏర్పాటు గావటానికి వీలుగా పంచాయితీరాజ్య పథకంలో మార్పువస్తుందనే ఆశాభావాన్ని పరిణాళిక శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిగారు ఇటీవల తిరుపతిలో జరిగిన పంచాయితీరాజ్య సమ్మేళనలో వెలిబుచ్చారు.

అనేకాంశాలు పంచాయితీ రాజ్య వ్యవస్థలో అవరోధాలు కల్పించగలవున్నాయి

పంచాయితీ రాజ్యశాఖలో జిల్లా సాయిని, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఉద్యోగులకు అర్హతలను ఎంచుకొనే జిల్లా స్వీస్ కమిషన్‌లను ఏర్పాటు చేసే సమయం వస్తే అంచనాలో ఉన్నదని గూడా శ్రీ రంగారెడ్డి తెల్పారు. రాష్ట్రంలోని 120 పేలయుండి ఎంచాయితీ పద్ధులలోను లక్షమంది పైగా వర్గాలకు సహకారి. చేయగా గ్రామాలను అభివృద్ధి పరచి, పంచాయితీరాజ్య పథకాన్ని జయవంతం చేయుటకు సమాయత్తమవుతున్నదని అన్నారు.

పి. టి. ఐ. సేన్‌గుప్తా భోపాల్‌కు బదిలీ

హైదరాబాద్, అక్టోబర్ 30

పి టి ఐ హైదరాబాద్ కేంద్రం ఎడిటర్ శ్రీ సేన్‌గుప్త భోపాల్‌కు బదిలీ అయి వెళుతున్న సందర్భంలో పి టి ఐ సిబ్బంది వారు విందు యిచ్చారు శ్రీ గుప్తా 3 తేదీన బొంబాయి మీదుగా భోపాల్ వెళ్తారు.

గోహత్య నిషేధానికి నిరశనదీక్ష పరంపర

హైదరాబాదు అక్టోబరు 30

గోవధ నిషేధశాసనం వెంటనే జరగాలని కోరుతూ సనాతన ధర్మమహాసభలవారు గత 166 రోజులుగా సాగిస్తున్న ఎడతెగని నిరశనదీక్షలలో ఇంతవరకు 274 మంది పాల్గొన్నారు.

రైలుప్రమాదంలో మృతులసంఖ్య 20

మెయిన్‌పురి, అక్టోబరు 30

ఆదివారం చికిత్సపొందుతున్న ఒక రైల్వేమేస్త్రి నేడు మరణించుటతో తుండ్ల-ఏటాకాబాద్ ప్రమాదంలో మరణించిన వారిసంఖ్య 20 కు పెరిగింది.

మృతులలో 16మంది సింహళ జాతీయులు వీరిలో 15 మంది బౌద్ధభిక్షువు ఒకరు వంటవాడు

తదితరులు ఇద్దరు భారతీయులు వీరు ఇంజన్ డ్రైవర్ బాగేశ్ పైర్‌మన్ నన్నన్ సింగ్ పాయింట్స్‌మన్ మహాపాల్ నేడు మరణించిన రైల్వేమేస్త్రి పేరు తెలియరాని తగలేదు మోటార్‌మన్ గుబ్బచాన్ సింగ్ కూడా ఎవ్వరిగా గాయపడగలిగాయి గాయపడినసింహళీయులలో, మృతిచెందిన సింహళీయులలో పోలీసుకు పేరవెయడానికి రైల్వే అధికారులు ఒక ప్రత్యేక విమానాన్ని ఏర్పాట్లు చేశారు ఆగ్రానుంచి రేపు కాపు ఎక్కుతుంది కాని ఈ విమానం బయలు దేరుతుంది నేటిరాత్రి శవాలను ఆగ్రాకు చేరవేస్తారు.

పి టి ఐ. విలేకరిపర్మిమాద స్థలాన్ని నేడు సందర్శించి వచ్చారు. ఆ ప్రాంతం అంతా భయంకరంగా వుందని అన్నారు.

ఇంజన్ మూడు బోగీలు పూర్తిగా ధ్వంసమైపోయాయి 6 వ నెంబరు లెవెల్ కాసింగ్ గేటువద్ద రైలు పట్టాలు తప్పినప్పుడు ఇంజన్ లోన్లో పడిపోయింది. ఇంజన్ రెండు ముక్కలుగా విరిపోయింది ప్రమాద స్థలాన్ని కేంద్ర డిప్యూటీ రైల్వే మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ నేడు చూచి వచ్చారు.

గుల్బాతీ సంఘానికి గుంటూరు జిల్లా సమస్యపై నివేదిక

శ్రీ వావిలాల సమర్పించాలని నిర్ణయం

గుంటూరు, అక్టోబర్ 30

నవంబర్ 2 వ తేదీనుకొండ. నాగార్జున సాగర్‌లను గుల్బాతీ సంఘం సందర్శించి నప్పుడు గుంటూరు జిల్లా వరిలంగ తరపున సంఘానికి నివేదికలను నివేదించడానికి తాసన సభ్యుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు ఏ ఏ చిరాడికి జిల్లా కలెక్టర్ ఏర్పరచిన అధికారి, అనధికారుల సమావేశం నిర్ణయించింది.

హౌరా-రాంచీఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి విధ్వంసచర్య కారణమట

న్యూఢిల్లీ, అక్టోబరు 30

ఈ నెల మొదటివారంలో ఘటికి లవద్ద సంభవించిన హౌరా రాంచి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి విధ్వంసకచర్యే కారణమని దర్యాప్తు జరిపిన రైల్వే ఇన్స్పెక్టర్ ప్రకటించారు.

ఎవరోవ్యక్తులు రైలుపట్టాలను ఉద్దేశపూర్వకంగా పెంగోట్టినట్టు దర్యాప్తులో పాల్గొన్న అధికారులు ఆధారాలు లభించినవని పేర్కొంటున్నారు. (పి. టి. ఐ.)

బండారనాయకే హత్య కేసులో అపీలుపై విచారణ ప్రారంభం

కొలంబో అక్టోబరు 30

ఏ హత్య పూర్వ ప్రధాని బండారనాయకే హత్య కేసులో మరణ శిక్ష పొందిన ముగ్గురు నిందితుల అపీలుపై విచారణ నేడిక్కడ ప్రారంభమైంది

ముగ్గురి కోసం నిందితులకు గత సంవత్సరం మరణ శిక్షవిధించింది అప్పీలుపై విచారణ జరుపుకున్న ఉన్నత న్యాయస్థానంలో ఐదుగురు న్యాయమూర్తులున్నారు

నిందితుల ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన జరిగే విచారణలో నిందితులు హాజరు కారు

కేసుపై క్షుణ్ణంగా విచారణ జరిపిన జడ్జీలకు కేసు నివేదించటంలో లోపం జరిగినదని నిందితుల వాదం (పి టి ఐ)

పరువు నష్టం కేసులో కరింజియాకు శిక్ష

ఎర్నాకులం, అక్టోబర్ 30

"మళయాళ రాజ్యం" పత్రిక ప్రధాన విలేకరి శ్రీ మెల్పన్ దాబలు చేసిన పరువు నష్టం కేసులో బిట్ పత్రికా సంపాదకుడు శ్రీ ఆర్. కె. కరింజియాకు దిగువ కోర్టు విధించిన శిక్షను కేరళ హైకోర్టు ధృవపరిచింది.

విచారణ జరిపిన కోర్టు శిక్షను రద్దు చేస్తూ సెషన్స్ కోర్టు చెప్పిన తీర్పును హైకోర్టు తోసి పుచ్చింది

ఐదు వందల రూపాయల జరిమానా, అది చెల్లించని పక్షంలో ఒక నెల కారాగార శిక్షను విధిస్తూ విచారణ జరిపిన దిగువ కోర్టు తీర్పు చెప్పినది

సి.వి.డి.మూర్తికి సన్మానం

హైదరాబాదు, అక్టోబరు 30

సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు శ్రీ సి. వి. డి. మూర్తి రష్యా పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన సందర్భంలో

భద్రతకు. నాణ్యతకు

జ్యూపిటర్

అన్ని రకాల ఉక్కు రోలింగ్ షట్టర్లు నెక్స్ లోటు తయారుచేయు (గిల్స్ మొదలైనవి.

తయారు చేయువారు

జ్యూపిటర్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్

17/176 బజారు, హైదరాబాద్

ప్రెసిడెంట్ నాసర్‌ను గద్దె దింపడానికి కుట్రలు

ఆఖరిప్రయత్నం జులై 23 న జరిగినట్లు ఈజిప్టు గాలిగుమ్మట దళాధికారి ఒప్పుకోలు

డమాస్కస్ అక్టోబరు 30

సంయుక్త అరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌ను పదవీ భ్రష్టుడ్ని చేయడానికి ఈజిప్టు అధికారులు మూడుసారు ప్రయత్నించారనీ కాని వీరి ఆటలను ఎప్పటికప్పుడు కనిపెట్టి నాసర్ వారిని అణచివేశారనీ సిరియా చేరిన ఈజిప్టు గాలిగుమ్మట దళ నాయకుడు వెల్లడించారు.

నాసర్ పదవీ భ్రష్టత్వానికి ఆఖరి ప్రయత్నం గత జులై, 23 న జరిగినట్లు అక్కడికివచ్చిన నాయకులను ఆరెస్టు చేసినట్లు మేజర్ తెలహా యిడే చెప్పినట్లు డెమాస్కస్ ఆకాశవాణి ప్రసారం నీకు తెలహా యిడే తన దళ తోపాలు లిబియాలోని కోసా ప్రాంతం జేరగానే అతనిని అరెస్టు చేశారు.

శ్రీ సంజీవయ్య పర్యటన

స్వంత నియోజక వర్గంలో

హైదరాబాద్ అక్టోబరు 30

ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య తన నియోజకవర్గంలో యీ నెల 28 నుంచీ పర్యటిస్తున్నారు.

ప్రపంచంలో ఆహార దుర్భిక్షం

నవంబరు సమావేశంలో చర్చలు

రోమ్ అక్టోబరు. 30

వచ్చే వారంలో ఏడు దేశాలకు చెందిన వ్యవసాయ నిపుణులు ఐక్యరాజ్య సమితి సమావేశమవుతున్నారు ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ఆహార సమస్యను గురించి ఏమి ఎలా జరిగిందో అక్కడ చర్చిస్తారు

నవంబరు 6 న 82 దేశాల ప్రతినిధులు 6 ఆఫీసియేట్ దేశాల ప్రతినిధులు ఐక్యరాజ్య సమావేశమవుతారు.

1960-61 లో ఆహారోత్పత్తి అధికమయినా ఆకలి కూడా పెరగడంవల్ల ఆహారకొరవు ఏర్పడిందని ఆహార వ్యవసాయ సంస్థ వార్షిక నివేదిక తెలుపుతున్నది.

1961-62 లో ఉత్పత్తి పెరుగుదల అంతగా ఉండబోదన్న, తక్కువేదీ, ఏదో కొత్త రహస్య పరికరాల్లో ఎరిస్థితి అంత ఆశాజనకంగా లేనట్లు కనిపిస్తున్నది

ఈ సమావేశం మూడురోజులు జరుగుతుంది. వ్యవసాయోత్పత్తి అధికంగా జరిగే దేశాలు వెనుకబడిన దేశాలకు ఎలా సహాయపడ గలిగేది చర్చిస్తారు.

పదే పదే

స్మృతి పథంలోకి వస్తాయి...

Nutrina

బిళ్లలు

అందమైన డబ్బాలు

మంచి నాణ్యతకు రుచికి చెందిన టాఫీలు స్వీట్సుతో పూర్తిగా నింపబడినవి

న్యూట్రిన్ కన్స్ట్రక్షనరీ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్

చిత్తూరు ఆంధ్రప్రదేశ్

NC 57

రష్యాలోని అల్బేనియా విద్యార్థులపై ఆంక్షలు

బెల్గ్రేడ్. అక్టోబర్ 30

రష్యా సైనిక పాఠశాలల్లోను, విశ్వవిద్యాలయాల్లోను విద్యార్థులు తమ తరగతులలో చేరరాదని అల్బేనియా ప్రభుత్వం అల్బేనియా విద్యార్థులను నిషేధిస్తూ ఉత్తరువులిచ్చిందని సోవియట్ రాయబార కార్యాలయానికి సన్నిహితంగా ఉన్నవారన్నారు.

అల్బేనియా విశ్వవిద్యాలయ విద్యార్థులు సైనిక పాఠశాలలో శిక్షణ పొందుతున్నవి అధికారులు, వేనంగి వెంపు అనింతరం మాస్కోకు తిరిగి రాలేకపోయారు యీ వర్గాలలో అన్నారు.

తిరియ దేశం మధ్య సంబంధాలు చెడిన కారణంగా, అల్బేనియా నుంచి సోవియట్ పౌరుల నందరినీ ఉప సంహరించుకొన్నారు. ఈ ఎపిసోడు బెల్గ్రేడ్ లో విద్యార్థులపాలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు

ఆరేడు దిగ్బంధనంకూడా చేశారా లేదా అనేది ఇంకా స్పష్టంగా తెలియదు

తూర్పు బెర్లిన్, తిరానా, అల్బేనియాల మధ్య, మాస్కో ద్వారా పెనుగుండా ఉరానాకు బెల్గ్రేడ్‌కు సమాన మార్గాలకు ఎలాంటి అవరోధం ఎర్పడలేదు.

లెనిన్, స్టాలిన్ల శవాలు ఉన్న మ్యూజియం మూసివేత

మరమ్మతులకోసము

మాస్కో అక్టోబరు 30

లెనిన్ స్టాలిన్ల మృత దేహాలను ఉంచిన రెడ్ స్క్వేర్‌లోని మ్యూజియంను మరమ్మతుల కోసమై విన్న రష్యా అధికారులు మూసివేశారు.

సాయుధ రక్షక భటులు యథావిధిగా కావలి ఉన్నారు

విద్యార్థులు స్టాలిన్ శవాన్ని లెనిన్ శవం ప్రక్కనుంచి తొలగించాలని కోరిన సందర్భంలో యీ శవాలను ప్రజలు సందర్శించడానికి వీలు కాకుండా మూసివేసినట్లు విశ్వసనీయ వర్గాలలో భావిస్తున్నారు.

బ్రిటిష్ జర్నలిస్ట్ రోలాండ్ హర్మన్ భారతదేశ పర్యటన

మనాస్ అక్టోబరు 30

పత్రికా రంగానికి "దెలీ మిర్రర్" పత్రికా సంపాదకులు శ్రీ రోలాండ్ హర్మన్ నవంబరు 6 న హైదరాబాద్ వస్తున్నారు నవంబరు 7 మధ్యాహ్నం బొంబాయి వెడతారు

భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధిని పరిశీలించడానికి పత్రికల వారిని ఇంటి చూచ్చటించడానికి వీరు ఈ దేశంలో పర్యటిస్తారు.

కారల్ మార్క్స్ స్మారకచిహ్నం

మాస్కో అక్టోబరు, 30

సోషలిస్టు సమాజ వ్యవస్థాపకుడు కారల్ మార్క్స్ స్మారకచిహ్నంనొకదానిని నిన్న ఉదయ ఇక్కడి రష్యా ప్రదేశపై కృశ్చేవ్ ఆవిష్కరించారు. 22 వ కమ్యూనిస్టు కాంగ్రెస్‌కు వచ్చిన ప్రతినిధులూ, ఇంకా పలువురూ మొత్తం 6 వేల మంది ఈ ఆవిష్కరణోత్సవంలో పాల్గొన్నారు.

ఈ కాంగ్రెస్ ఆమోదించవలసిన రష్యా కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమపై మార్క్స్, ఏంగిల్స్, లెనిన్‌ల స్మారక చిహ్నమని కృశ్చేవ్ అన్నారు

రష్యా లోగడ ఒకసారి నివివాన్ని నడిపించినపి, కమ్యూనిస్టు సమాజాన్ని స్థాపించడానికి ఇప్పటి మరో 20 సంవత్సరాలు పట్టవచ్చని పడవలసి ఉన్నదనీ ఖాన్ గోలన్ అన్నారు

ఈ ఉత్సవానికి ఆహ్వానితులైన పశ్చిమ దేశాల ఎత్తుకల వారెవ్వరికీ పాల్గొనడానికి అనుమతి లభించలేదు.

రష్యా-అమెరికా దౌత్యాలయాలవద్ద ప్రదర్శనలు

న్యూఢిల్లీ అక్టోబర్ 30

రష్యా ఉపయోగించవలసిన 50 మెగా టన్నుబాంబుకూ, వాతావరణంలో అణ్వాయుధాలను సమకూర్చడానికి జరుగుతున్న ప్రయత్నాలకూ వ్యతిరేకంగా ఇక్కడి కొందరు ప్రదర్శనలు చేయ తలపెట్టగా ఇజేలీ పోలీసులు అమెరికా, రష్యా రాయబార కార్యాలయాలవద్ద కాపుదల పర్యాలు తీసుకొన్నారు

రష్యా రాయబార కార్యాలయంవద్ద వికీతా నాకిని బాంబును ప్రయోగించండి అనే అంటూ అమెరికా రాయబార కార్యాలయంవద్ద కెన్నెడీ. వికీతాను అనుసరించి జర్మనీలోఅణ్వాయుధాలు ఇవ్వండి"అనే పేరా రాయబారుల ఆవరణలోను ప్రదర్శనలు జరిగాయి

ఇజేలీ నివాసులు కొందరు రష్యా రాయబారికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని అందివ్వబోగా, రాయబార కార్యాలయంలో ఉన్నప్పుడు రాయలసినదిగా ఒక సోవియట్ అధికారి చెప్పి వెళ్లిపోయారు

సింగపూరులో ప్రభుత్వోద్యోగుల సమ్మె

ఎదుర్కోడానికి ప్రభుత్వ సన్నాహాలు

సింగపూరు అక్టోబరు 30

మంగళవారం నాటి నుంచి సమ్మె సాగిస్తామని కొందరు ప్రభుత్వోద్యోగులు బెదరించిన కారణంగా అత్యవసర శాఖలన్నీ పని సాగించేందుకు వీలుగా ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టింది.

ఎవి సాంఘికంచిన వారి ఉద్యోగాలకు తాత్కాలిక నియామకాలు తీసుకోవటం మరి కూడా ప్రభుత్వం పరిశీలించింది.

కొంత మంది ఉద్యోగుల సంఘ పెద్దలే సమ్మె గుర్తింపును ఎలుత్తం అంగీకరించిన కారణంగా ఈ సమ్మె జరుగుతున్నది ఈ సంఘంలో సుమారు లక్షలకు చెందిన 15 వేల మంది ఉద్యోగులు ఉన్నారు.

పెరేవిస్ పభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు హోక్ సెంగ్ సమ్మెకు ప్రభుత్వం తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సమ్మెకు ప్రతి స్పందనగా పెరేవిస్ మరి కొన్ని చర్యలు సంప్రదించినట్లు సమాచారం.

వ్యాపార సరళి

కోత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ : 4255

సోమవారం 30-10-1961

100 కిలోగ్రాముల తూకంలో

సన్నబియ్యం	70-00	80-00
మధ్యతరగ	46-28	53-00
అమ్మకాలు	57-00	62-00
19 నెం బిం	54-00	56-25
గొంపె	46-00	48-00
24 నెం బిం	68-00	70-00
యం. కె. కె. బిం	67-00	68-00
కనుము బిం	61-00	62-00
3 12	66-00	67-00
డి. బి.	62-00	63-00
తెల్ల జొన్నలు	37-00	40-00
దప్పి ..	33-00	36-00
ఎర్ర ..	27-50	30-00
ఎనుము	116-00	125-00
కందులు	42-50	45-50
ఎర్ర కందులు	34-50	36-50
పెసలు	36-00	40-50
మినుములు	53-00	56-50
అలసందలు	—	—
పెసగలు	43-00	47-00
ఉలవలు	31-00	32-00
బెల్లం	25-00	40-00
మిర్చి	100-00	108-00
చింత పండు	75-00	108-00
ఉలగడ్డ	19-00	37-75
గోధుమ	58-00	65-00
ఎర్ర గోధుమ	52-00	63-00
మక్క గోధుమ	58-00	58-00
కుసుమలు	42-00	44-00
నువ్వులు	85-00	105-00
ఇలాచిపిలకు కొం	68-00	72-00
.. పాతది	105-00	108-00
.. పెద్దది	—	—
ఆముదాలు	60-00	62-00
పత్తి గింజలు	28-00	35-00
మానె 10 కిం గ్రా	17-75	17-75
పెద కందిపప్పు	61-00	63-00
చిన్న కందిపప్పు	52-00	54-00
మినప పప్పు	75-00	76-50
పెసర పప్పు	55-00	58-00
పెసగ పప్పు	54-00	55-00
శనగ పప్పు	53-00	55-00
లంక పప్పు కొం	38-00	40-00

దెబ్బడ భూమయ్య నారాయణ వండి బంగారం రగలవర్తకులు

సిద్దంబర్ బజార్

ఫోన్ : 6260

శేరువు బంగారం	143-75
కిసాన్ మార్కు బిళ్ళ	144-00
వెండి వంది తులాలకు	237-00
.. తు 1 కి	2-40
నవరత్నం	95-00
దసియాలు కొం	60-00	68-00
ఇలాచికాయ	67-00	85-00

మద్రాసులో సైనిక పాఠశాల

శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

మదరాసు. అక్టోబరు 30

రాష్ట్రంలో త్వరలోనే సైనిక శిక్షణాలయాన్ని ప్రారంభిస్తామని ప్రధాన త్వం వయాల్పాంచి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంనిన్నయిక్కడ వెలడించారు

హైదరాబాదులో జరిగిన పశ్చిమ రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశంలో పాల్గొని ఇక్కడికి వచ్చారు.

యువకుల్లో క్రమశిక్షణ పెంపొందించి ఉత్తమ పౌరులుగా తయారు చేసేందుకు, యీ సైనిక శిక్షణాలయం ఉపయోగపడగలదని ఆయన అన్నారు

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(19 6 జీ లిమిటెడ్ కార్పొరేషన్ చట్టము క్రింద సాధించబడి) హైదరాబాద్ జోనల్ ఆఫీసు

శ్రీ ఎమ్ పి నరసింహారావుగారి పేరు తప్పకుండ ఇన్‌స్యూరెన్స్ పాలసీ కొనుగోలు చేయడమైనది ఇదివరకు తెలియజేసినట్లు ఈ కొలువు నుంచి ఒక నెలలోగా పత్రాలు మాకు రాకపోతే పాలసీ రద్దు అవుతుంది

హైదరాబాద్ (సం) కె. ఎల్. కె. ఖాన్ తేది 30-10-1961 డివిజనల్ మేనేజర్

శ్రీలక్ష్మీనారాయణస్వామివారి చిత్రం 11" × 18 20" × 14" సైజులలో సరసమైన ధరపై దొరుకును. వలయువారు

రాజన్ ట్రేడింగ్ కార్పొరేషన్,

42, కోఠీ బజార్, శివకాశి

బర్కలి

మంచి రుచి

ధారాళమైన పొగ

(10-30 నయా పై 50-ఉ 1 50 నయా పై మరియు 20 సిగరెట్ల క్రొత్తరకమైన ప్యాకెట్లు 60 నయా పై)

సంగీతంలో నూతన సృష్టి



నమూనా 0724 6 వాల్వ్ ఆల్ వేవ్ 8 బ్యాండు పూర్తిగా బ్యాండ్లు వ్యాపించినది

ఎసి లేక ఎసి డిసి (రెండు నమూనాలు)

murphy radio

మర్ఫీ రేడియో

ఇంటి ఆనందదాయకమైనది

MR.G.131



మోటారు కారు లేక ఎడ్ల బండి?

CANARA SPRINGS

CW-531

ఏటి మధ్య ఉండే తేడా ఒక మంచి స్ప్రింగు వల్ల తెలిసిపోతుంది మీ వాహనం బండి మురికి మరియు నాగపూరులలో కాకుండా లారీలాగా ఉండాలంటే కెనరా స్ప్రింగులనే కోరుకోండి.

Printed by K. R. Pattabiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E Editor: Gora Sastri.